RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 370 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 29 శనివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలి

### వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశం



హైదరాబాద్ / నగరనిజం : పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు.

వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు.

వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# మయన్మార్, థాయ్‌లాండ్‌లో విలయం

**వణికించిన భూకంపాలు 153 మందికి పైగా మృతి**
**కళ్లముందే పేకమేడల్లా కూలిన ఆకాశహర్మ్యాలు, గుళ్లు, గోపురాలు**
**మృతుల సంఖ్య వేలల్లో?**
**సైరన్ల మోత.. భయంతో జనం పరుగులు**
**బ్యాంకాక్‌లో 7.3, 6.4 తీవ్రత.. 9మంది మృతి**
**భారత్ అండగా ఉంటుంది: ప్రధాని మోదీ**

మయన్మార్, థాయ్‌లాండ్‌లు వరుస భూకంపాలతో చిగురుటాకులా వణికిపోయాయి. శుక్రవారం 12నిమిషాల వ్యవధిలోనే రెండుసార్లు భారీ భూకంపాలు సంభ వించడంతో మయన్మార్, బ్యాంకాక్‌లో పలు బహుళ అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. ప్రాణభయంతో ప్రజలు హాహాకారాలు చేస్తూ వీధుల్లోకి, పార్కుల్లోకి పరుగులు తీశారు.

మయన్మార్‌లో 1000 పడకల ఆసుపత్రి, పలు భారీ భవనాలు, మసీదులు, గుళ్లు గోపురాలు కుప్పకూలాయి. ఈ భూకంపాల బారినపడి దాదాపు 153 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 800 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం 12.50 గంటల సమయంలో తొలుత భూమి భారీగా కంపించింది. ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే మరో రెండుసార్లు భూమి కంపించింది.

సెంట్రల్ మయన్మార్‌లోని మోనివా నగరానికి తూర్పున 50 కి.మీ. దూరంలో 10కి.మీ. లోతులో భూకంప కేంద్రాన్ని కనుగొన్నారు. మయన్మార్‌లో భూకంప తీవ్రత గరిష్ఠంగా 7.7 నమోదైంది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన నేపథ్యంలో సహాయం అందించాలని మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. మయన్మార్‌కు పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో భూమి రెండుసార్లు కంపించింది.

బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.3, 6.4గా నమోదైంది. బ్యాంకాక్‌లో పలు భవనాలు కుప్పకూలాయి. నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనం కళ్లముందే పేకమేడలా కూలడంతో తొమ్మిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పో గా సుమారు 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్టు తెలుస్తోంది. థాయ్‌లాండ్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. భూకంపం దాటికి రెండు దేశాల్లో రోడ్లు భారీగా చీలిపోయాయి. మయన్మార్, థాయ్‌లాండ్‌కు అండ గా ఉంటామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్టు ఎక్స్ వేదికగా వెల్లడించారు.





# హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కె. గోపీశంకర్



హయత్ నగర్ / నగరనిజం: హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కె.గోపి శంకర్ ఘన విజయం సాధించారు. బారీ మెజారిటీతో గెలుపొందిన ఆయనకు న్యాయవాదులు, మద్దతుదారులు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గోపి శంకర్ మాట్లాడుతూ, తనను విశ్వసించి గెలిపించిన న్యాయవాదులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల హక్కులు, సంక్షేమాన్ని కాపాడేందుకు తాను ఎప్పుడూ ముందుండి పనిచేస్తానని అన్నారు. కోర్టు పరిసరాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, న్యాయవాదులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం కోసం కృషి చేస్తానని చెప్పారు.న్యాయ సేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని గోపి శంకర్ తెలిపారు. ఈ విజయాన్ని తనపై న్యాయవాదులు ఉంచిన నమ్మకానికి ప్రతీకగా అభివర్ణిస్తూ, అందరి సహాయ సహకారాలతో తమ అసోసియేషన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు పాటుపడతానని పేర్కొన్నారు.

# హయత్‌నగర్ డిపోలో 'డయల్ యువర్ డిపో మేనేజర్' కార్యక్రమం

హయత్ నగర్ / నగరనిజం: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రయాణికులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. మార్చి 29, శనివారం రోజున మధ్యాహ్నం 12:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు 'డయల్ యువర్ డిపో మేనేజర్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రయాణికులు పాల్గొని తమ సూచనలు, సలహాలు తెలియజేయవచ్చు. ప్రయాణ సౌకర్యాలు, సేవా ప్రమాణాలు, ఇతర సమస్యల గురించి ప్రయాణికుల అభిప్రాయాలను స్వీకరించనున్నారు.వివరాలకు: 9959226138 (డిపో మేనేజర్, హయత్‌నగర్ 1 డిపో).

## -సామాజిక బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి-

# శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి

- తొండుపల్లి వద్ద నేషనల్ హైవేపై సీసీ కెమెరాల ఏర్పాటుకు బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ 40 వేల విరాళం
- సీసీ కెమెరాలను లాంచనంగా అనంగా ప్రారంభించిన సీఐ నరేందర్ రెడ్డి
- సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించిన బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన సీఐ నరేందర్ రెడ్డి





రాజేంద్రనగర్, మార్చి 28(నగరనిజం ప్రతినిధి):సమాజంలోని ప్రతి ఒక్కరూ నేరాల నియంత్రణ కోసం బాధ్యతగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా భావించి భారతీయ జనతా పార్టీ నేత కొండా పరమేష్ గౌడ్ తో పాటు తొండుపల్లి గ్రామానికి చెందిన యువకులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. కొండా పరమేష్ గౌడ్ తో పాటు ఇతర యువకులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ పై సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతలు ముందుకు రావాలని ఇటీవల శంషాబాద్ పోలీసులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తొండుపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ తదితర నేతలు తొండుపల్లి ఫ్లై ఓవర్ పై సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం 40 వేల విరాళాన్ని పోలీసులకు అందించారు. దీంతో తొండుపల్లి వద్ద బెంగళూరు నేషనల్ హైవే పై ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి శుక్రవారం నాడు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ నరేందర్ రెడ్డి.... సామాజిక బాధ్యతగా తొండుపల్లి వద్ద నేషనల్ హైవేపై సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కొండా పరమేష్ గౌడ్ తో పాటు స్థానిక నేతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పరమేష్ గౌడ్ తో పాటు ఇతర నేతలను ఆదర్శంగా తీసుకొని తమ తమ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అమోఘమని చెప్పారు. ఈ నేపథ్యంలో నేరాల నియంత్రణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు, కాలనీలతో పాటు గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సీఐ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

**• సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చాం-కొండా పరమేష్ గౌడ్**

సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో సీఐ నరేందర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సామాజిక బాధ్యతగా భావించి తొండుపల్లి వద్ద నేషనల్ హైవేపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి తాము ముందుకు వచ్చినట్లు భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు కు ముందుకు వస్తే నేరాలను కట్టడి చేయడం ఎంతో సులభమని అభిప్రాయపడ్డారు.

**• నేతలను ఘనంగా సన్మానించిన సీఐ నరేందర్ రెడ్డి**

సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ తో పాటు పలువురు స్థానిక నేతలను సిఐ నరేందర్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మరోవైపు సీఐ నరేందర్ రెడ్డిని బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపాటి సుధాకర్ గౌడ్, దొడ్డ పెంటయ,రేణట్ల అశోక్ గౌడ్,పోలపల్లి సునీల్ గౌడ్,పెదిరిపాటి శేఖర్ గౌడ్, కోడూరు సుఖేందర్, కొండ సుదర్శన్ గౌడ్,ఏ.సిద్ధులు,నర్సింగ్, దామోదర్ అలియాస్ చంటి,బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి




నారాయణపేట,మార్చి 28, (నగరనిజం): గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏఐటి యు సి ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో పేట జిల్లా నాయకులు పి.వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలో తగ్గుతున్నారని కార్మికులకు బానిస బతుకులుగా చూస్తున్నారని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేకూర్చలేదని ఆయన అన్నారు అమాలి కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని వారిని బోర్డులో పేరు నమోదు చేయించాలని ఆయన పేర్కొన్నారు కావున 20 సంవత్సరాలు నుండి కార్మికులు రుణపడి ఉదయం నుంచి రాత్రి 7 దాకా పనిచేసే జీవనం కొనసాగిస్తున్నారు. కావున ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల బతుకులు మారడం లేదని ఆయన అన్నారు సరైన రేట్లు లేక యాజమానులు ఎట్టి కార్మికులకు కొత్త రేట్లు ఉగాది సందర్భంగా రేట్లు పెంచాలని యాజమానులను కోరుతున్నాను కార్మికులకు భద్రత కల్పించాలి అదేవిధంగా కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి వీఎస్ఐ కార్డులు పంపించాలని ఆయన అన్నారు పనిచేసే క్రమంలో అకస్మాత్తుగా మరణిస్తే వారికి పది లక్షల రూపాయలు ప్రభుత్వాలు అందజేయాలని ఆయన కోరారు.అదేవిధంగా అంగవైకల్యం చెందితే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో ప్రవేశపెట్టినారు. ఇట్టి హమాలి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అడవులైన పేదలకు పేదలను గుర్తించి వారికి మంజూరు చేయాలని వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భాను,ఉపాధ్యక్షులు బాలస్వామి కార్యదర్శి నీలి కథలప్ప,సహాయ కార్యదర్శి బాల నరసింహ కమిటీ నెంబర్లు మల్లేష్,కురుమయ్య,రాజు, నరసింహులు సూరి గొల్లంపల్లి అంజి బోయిన్పల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ స్వహాని ఉరుసులో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నారాయణపేట, మార్చి 28, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం మదనాపురం మండలం గోపన్ పెట్ మహబూబ్ సుహని బండలయ్య ఉర్సు లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ డా"వాకిటి శ్రీహరి, అనంతరం గౌరవ ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలకు అందజేస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్ల, తులసీ రాజ్, నల్గొండ శ్రీనివాస్, చెన్నయ్య సాగర్, గంగాధర్ గౌడ్,గణేష్, బషీర్ , జహంగీర్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట బార్ అసోసియన్స్ అధ్యక్షులుగా నాలుగోసారి దామోదర్ గౌడ్ ఎన్నిక



నారాయణపేట, మార్చి 28( నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలోని శుక్రవారం కోర్టు సమదాయంలో జరిగిన బార్ అసోసియేషన్స్ ఎన్నికల్లో మొత్తం ఓట్స్ పోలైనవి 65. దామోదర్ గౌడ్ 54ఓట్లతో మెజారిటీతో అభ్యర్థి రఘువీర్ యాదవ్ మీద దామోదర్ గౌడ్ గెలవడం జరిగింది రఘువీర్ యాదవ్‌కి 11 ఓట్లు పోలైనవి. దామోదర్ గౌడ్ వరుసగా ఇది 5వ సారి బార్ సోసియన్స్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పేట స్థానిక ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు

- ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాలుపవర్ నాయక్



నారాయణపేట, మార్చు 28, (నగరనిజం):తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత అన్ని కులాలను సమానంగా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు బాలు పవర్ నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు. ఈ సందర్భంగా ఆయన గతంలో సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వాహకులు చేసే ఖర్చులు 80000 మాత్రమే ఇచ్చే ప్రభుత్వం అది కూడా పూర్తిస్థాయిలో ఇప్పటివరకు బిల్లులు అందలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే సేవాలాల్ జయంతి నిర్వాహకులకు కావలసిన డబ్బులు 1,60,000 వెంబడే రిలీజ్ చేసి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. సందర్భంగా నారాయణపేట తహసిల్దార్ కార్యాలయంలో సేవాలాల్ జయంతి సందర్భంగా చేసిన ఖర్చులకు సంబంధించిన చెక్కును శుక్రవారం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బాలు పవర్ నాయక్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా నిమ్మల నరసింహులు నియామకం






జవహర్ నగర్ /నగరనిజం న్యూస్ మార్చ్ 28 : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాజీ నగర్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల నరసింహులు మాట్లాడుతూ 25,26,27 మార్చ్ 2025 తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3వ,మహాసభలు నిజాంబాద్ లో జరిగినవి. ఈ మహాసభలో వివిధ జిల్లాల నుండి వచ్చిన జిల్లా నాయకులను పరిశీలించి సభ్యత్వము, పోరాటాలు ఉద్యమాలు చూసి జిల్లా నాయకత్వానికి జిల్లా కార్యదర్శిగా ఉన్న నాకు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తీసుకోవడం జరిగినది. కావున తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకత్వానికి మరియు తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మేడం.కి మేడ్చల్ జిల్లా కమిటీ తరఫున నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర కమిటీ నాయకత్వానికి మేడ్చల్ జిల్లా నాయకత్వానికి విప్లవ అభినందనలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చినందుకు రైతాంగ సమస్యల పోరాటానికై ముందు ఉండి మేడ్చల్-జిల్లా రైతాంగ సమస్యలపై ఉద్యమాలు చేస్తూ వారి నమ్మకాన్ని బలోపేతం చేస్తానని, మేడ్చల్ జిల్లా రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో సీఈఓకు ఘన సన్మానం



**నారాయణపేట,మార్చి 28, ( నగర నిజం): నారాయణపేట సీఈఓకు శుక్రవారంఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి తరఫున, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి , మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి , యువజన నాయకులు అఖిలేశ్ రెడ్డి , వాదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.**

# దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జై బాపు,జై భీమ్,జై సంవిదాన్

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు అంజల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహణ
- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలు హరించివేస్తుంది-ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా




మార్చి 28,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూనేటి అంజల్ రెడ్డి అధ్యక్షతన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం శుక్రవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే మన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు.బీసి కుల గణన,ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను హరిస్తుందని విమర్శించారు.పార్లమెంటులో విపక్షాలను మాట్లాడనీయకుండా అణచివేయడం ప్రజాస్వామ్యానికి హాని కలిగించే అంశమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదాలతో ముందుకు సాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ దోకూర్ భీమ్ రెడ్డి గారు,మార్కెట్ వైస్ చైర్మన్ హన్మంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అది హన్మంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వర్మ ముదిరాజ్ గారు టౌన్ వైస్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి గారు,సీనియర్ నాయకులు రాము,పాండు టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్ చారి,మండలబీసీ సెల్ అధ్యక్షుడు గోపాల్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రాము, మార్కెట్ డైరెక్టర్ రామస్వామి, కురుమూర్తి దేవస్థాన డైరెక్టర్ గౌని రాము,టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు,వివిధ గ్రామాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ

- దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే కఠిన చర్యలు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగరనిజం: ఏప్రిల్ నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం నాడు అదనపు కలెక్టర్ వికారాబాద్ జిల్లాలోని రేషన్ షాప్ డీలర్స్ అధ్యక్షులతో, కార్యదర్శులతో మరియు జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.తేదీ 1-4-2025 నుంచి సన్న బియ్యం డిస్ట్రిబ్యూషన్ పై డీలర్స్ కి అవగాహన కల్పించడం జరిగింది. లాంచనముగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తేదీ 30-3- 2025 నాడు సన్న బియ్యం డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం సూర్యాపేట జిల్లా నందు ప్రారంభం అవుతుంది ఉన్నది. తదుపరి జిల్లాలలో తేదీ 01-04-2025 నుంచి రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని డీలర్స్ కి తెలియజేస్తూ పంపినీ దారులకు సన్న బియ్యం మాత్రమే ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.ఒకవేళ సన్న బియ్యం కు బదులుగా దొడ్డు బియ్యం ఇచ్చినట్లయితే సంబంధిత డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమును జయప్రదం చేయాల్సిందిగా రేషన్ షాప్ డీలర్స్ కి మరియు జిల్లా యంత్రాంగమునకు తెలియజేయడం జరిగింది. ఇప్పటికే జిల్లాలోని 588 రేషన్ షాపులకు సన్న బియ్యం పంపించడం జరిగింది అని జిల్లా అదనపు కలెక్టర్ తెలియజేశారు

## ఉపకార వేతన దరఖాస్తు గడువు పొడిగింపు


- షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి మల్లేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం: ఉపకార వేతనాల దరఖాస్తు పొడిగింపు జరిగిందని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం ద్వారా అర్హులైన ఎస్సి, ఎస్ టి, బి.సి, మరియు మైనారిటీ విద్యార్థిని విద్యార్థుల భోదన రుసుము మరియు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు గడువును మార్చ్ 31 నుండి మే 31 వరకు పొడగించడం జరిగిందని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్రీ యన్. మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా లో 2024-25 సంవత్సరంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ లో 2447 విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా కేవలం 1654 మంది విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంక 823 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నది మరియు వివిధ రకాల వృతిపరమైన కోర్సుల ప్రవేశములు ఇంకను జరుగుతున్నవి. అలాగే ప్రవేశము పొందిన విద్యార్థుల యొక్క వివరములు కూడ సంబంధిత యునివర్సిటీల వారు సమర్పించవలసియున్నది. కావున ఇప్పటి వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోని వారిని కళాశాల యాజమాన్యాలు నందు మే 31 వరకు దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజీవ్ యువ వికాస పథకాలకు దరఖాస్తులు

- డిఎండబ్ల్యూఓ హనుమంతరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం:రాజీవ్ యువ వికాస పథకము ద్వార స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని డిఎండబ్ల్యూఓ హనుమంతరావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వార మైనారిటీలు అనగా ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మరియు పారశిల కొరకు అర్హులైన అభ్యర్థుల ద్వారా ఏప్రిల్ 5వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

- **అర్హతలు:**

వ్యవసాయ పథకాలకు 21-55 సంవత్సరాలు (జూలై 1నాటికి), వ్యవసాయ మరియు సంబంధిత రంగాలకు: 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారికి ఆధార్ , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2,00,000 మించకుండ ఉండాలని అన్నారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధ్రువికరణ పత్రము కలిగి ఉండాలని తెలిపారు.రవాణా పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,అదేవిధంగా వ్యవసాయ పథకాలకు పథకాలకు పట్టాదార్ పాస్ బుక్ ఉండాలని తెలిపారు.దివ్యాంగులకు సదరం ధ్రువపత్రం కలిగి ఉండాలని అన్నారు. మొత్తం లక్ష్యంలో మహిళలకు కనీసం 25 శాతం, అదేవిధంగా ఒంటరి మరియు వితంతువులు, వికలాంగులు కనీసం 5 శాతం అర్హులని తెలిపారు. తెలంగాణ ఉద్యమ వీరులు, ఎస్సీ ఉపవర్గ ఉద్యమాల్లో త్యాగం చేసిన వారి కుటుంబాలు, స్వయం ఉపాధిక లో నైపుణ్యం ఉన్నవారు పోర్టల్లో నమోదు చేసుకొని అట్టి ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నకు సమర్పించాలని అదేవిధంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కార్యాలయములో సమర్పించాలని ఆయన తెలిపారు.ఒక కుటుంబానికి/రేషన్ కార్డు కి చెంది గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వము నుండి లబ్ది (సబ్సిడీ) పొందిన వారు అనర్హులని ఆయన తెలిపారు.ఆర్థికంగా సాధ్యమయ్యే స్వయం ఉపాధి కార్యకలాపాన్ని ఎంపిక చేసుకోవాలి డిఎండబ్ల్యూఓ హన్మంతరావు తెలిపారు.

## దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం:దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత తలుచుకుంటే ఎంతటి కష్టమైన పని అయినప్పటికీ ఛేదించగలుగుతారన్నారు. యువత గొప్ప లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. నచ్చిన రంగాల్లో యువత ప్రత్యేక సాధనతో పాల్గొని దేశ, విదేశాల్లో తమ ప్రతిభను చాటుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. క్రీడా, సాంస్కృతిక ఇతర వైవిధ్య రంగాల్లో రాణించేలా కృషి, పట్టుదలతో గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు తమ ప్రతిభను కనబరచుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకువస్తూ ప్రోత్సహిస్తుందని వాటిని అందిపుచ్చుకొని తమ జీవితాల్లో అనుకున్న గమ్యాలకు చేరే విధంగా పాటుపడాలని యువతకు సూచించారు.ఎందరో మహానీయులు దేశ ఐక్యత కోసం కృషి చేసిన వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు. యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక, వ్యాపార రంగాల్లో సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చెడు వ్యసనాలకు గురికాకుండా, సమాజంలో మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా యువత వృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాటలు, జానపద, పల్లె నృత్య, సైన్స్ ఫెయిర్, డ్రాయింగ్, కవిత్వ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఐసయ్య, డివైఎస్ఓ హనుమంతరావు , డిఎం అండ్ హెచ్ఓ వెంకటరవణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మల్లిఖార్జున్, రామ సుబ్బారెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటిఆర్,హరీష్ రాష్ట్రానికి పట్టిన శని

- ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్



హైదరాబాద్ మార్చి 28 (నగరనిజం న్యూస్ )కేటిఆర్,హరీష్ రాష్ట్రానికి పట్టిన శని అని అసెంబ్లీ సాక్షిగా అపద్దాలు మాట్లాడుతున్నారని ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్మెట్టు సాయి కుమార్ ఫైర్ ఐనారు. శుక్రవారం గాంధీ భావన లో మీ డియా సమావేశం లో మాట్లాడుతూ నాయకులు ఎన్ని అపద్దాలు మాట్లాడిన అవి నిజాలు కావుసీఎం రేవంత్ రెడ్డిని చుస్తే వాళ్లకు కడుపు మండుతుందిసిరి సిల్ల, సిద్దిపేట దొంగలు హరీష్ రావు,కేటిఆర్ కుత్రలు సాక్షాత్తు కనిపిస్తున్నవన్నారు. 2023 లో హరీశ్ రావు, కేటిఆర్ లు గప్లత్ లో గెలిచారు ప్రజలను మోసాలు చేసి మీసాలు మెలేస్తున్నారుతులకు సంకెళు ,,వేసిన చరిత్ర ను ప్రజలు మర్చి పోరుతెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఇబ్బంది పెట్టింది మీరుమీ దుర్మార్గాలను రాష్ట్ర ప్రజలు ముందే గమనించారన్నారు.ఇప్పటికే ప్రజలు ను వంద ఫీట్ల గోతిలో బొందపెట్టారు%వా%1 సిద్దిపేట నుండి హరీష్ రావు 2 సిరిసిల్ల నుండి కేటిఆర్ లు వచ్చే ఎన్నికల్లో మాజీలు కావడం ఖాయంబీజేపీ చెప్పే ప్రతి అపద్దపు మాటను సోషల్ మీడియా నిజం చేయడానికి అష్ట కష్టాలు పడుతుందన్నారు.

## తెలంగాణలో తొలగించబడిన 26 కులాలను కలిపేటట్టు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి

- కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును కోరిన ఆళ్ల రామకృష్ణ



న్యూ ఢిల్లీ మార్చి 28 (నగరనిజం న్యూస్ )మన ఉత్తరాంధ్ర బీసీ నాయకులు ఢిల్లీ వచ్చిన సందర్భంగా కేంద్ర పౌర విమానయాన మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు డిన్నర్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిని 26 కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మరాడ శ్రీనివాసరావు కలిసి తెలంగాణలో తొలగించబడిన 26 కులాలను వెంటనే కలిపేటట్టు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలాగే కేంద్రంలో తెలంగాణ బీసి లకు 42 శాతం రిజర్వేషన్స్ మరియు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పెట్టేటట్టు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారిని కోరినట్లు ఆళ్ల రామకృష్ణ తెలిపారు.అందుకు మంత్రి సమ్మతి తెలియజేస్తూ పై సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించే దిశలో ఉన్నామని చెప్పినట్లు రామకృష్ణ తెలిపారు.

## 66 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.3.3 కోట్లు ఎక్స్ గ్రేషియా విడుదల

- రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి



హైదరాబాద్ మార్చి 28 (నగరనిజం న్యూస్ ) ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 66 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం శుక్రవారం రూ.3 కోట్ల 30 లక్షల ఎక్స్ గ్రేషియాను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం సూచన మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక, ప్రణాళిక) కె. రామక్రిష్ణా రావుతో సమన్వయము చేసి నిధులు విడుదల చేయించానని అనిల్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 28 మంది, జగిత్యాల 19, కామారెడ్డి 9, నిర్మల్ 7, మెదక్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో ఒక్కొక్కటి చొప్పున 66 మంది ఖాతాల్లో డబ్బులు జమ అయినవని వివరించారు. గతంలో 103 మందికి రూ.5 కోట్ల 15 లక్షలు విడుదల చేశారని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 169 మందికి రూ.8 కోట్ల 45 లక్షలు చెల్లింపు జరిగిందని అనిల్ వివరించారు.

## రేపే ఈ ఏడాదికి తొలి సూర్య గ్రహణం



**నారాయణపేట, మార్చి 28,( నగర నిజం ):ఈ ఏడాది తొలి సూర్యగ్రహణం రేపు ఏర్పడనుంది. అయితే భారత కాలమానం ప్రకారం ఇది రాత్రివేళ లో సంభవిస్తుండటంతో మనదేశంలో కనిపించదని ఖగోళ సైంటిస్టులు చెబుతున్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్, అట్లాంటిక్, ఉత్తర, దక్షిణ అమెరికాలోని పలు దేశాల్లో సూర్యగ్రహణం కనువిందు చేయనుంది. అక్కడి కాలమానం ప్రకారం మ.2.20 గంటలకు ప్రారంభమై సా.4.17 గంటలకు సంపూర్ణ దశకు చేరుకుంటుంది. సా. 6.13 గంటలకు సూర్య గ్రహణం పూర్తవుతుంది.**

# రాష్ట్రంలో దిగజారుతున్న విద్యా ప్రమాణాలు

మేడ్చల్‌జిల్లాబాజాపానాయకులు,మథర్‌హెల్పింగ్‌హ్యాండ్స్‌సోషల్‌ఆర్గనైజేషన్‌చైర్మన్,
గాలి సంపత్ యాదవ్



హైదరాబాద్ మార్చి 28 (నగరనిజం న్యూస్ ) రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు రోజు రోజుకి దిగజరుతున్నాయని ఇటీవల ప్రథమ్ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన అసర్ సర్వే నివేదిక స్పష్టం చేసిందని మేడ్చల్ జిల్లా బాజాపా నాయకులు, మథర్ హెల్పింగ్ హ్యాండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ గాలి సంపత్ యాదవ్ తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ రెండవ తరగతుల్లోనే విద్యార్థులకు పునాది అభ్యసనం జరపాలని ఇందుకోసం వీరిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నూతన జాతీయ విద్యా విధానం పేర్కొంది, అయితే మన రాష్ట్రం మాత్రం ఈ విషయంలో తిరోగమనంలో ఉంది, దీనికి గల కారణాలు అసర్ నివేదికను పరిశీలిస్తే తెలుస్థాయి, అసర్ నివేదిక ప్రకారం నేటికి రాష్ట్రములో 62% మంది ఒకటవ తరగతి పిల్లలకు ప్రత్యేక తరగతి గదులు లేవు, వీరిని ఇతర తరగతులతో కలిపి కూర్చోబెట్టి భోధిస్తున్నారు, ఫలితంగా వీరిలో పునాది అభ్యసనం కొరవడింది ఉపాధ్యాయుల కొరత పాఠశాలలో ఒకే తరగతి గది ఉండటం వంటివి ఇందుకు ప్రధాన కారణం,విద్య కోసం వేల కోట్లు ఖర్చుపెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం నేడు పాఠశాలల్లో కనీసవసతులు కూడా కల్పించలేకపోతుంది, అసర్ నివేదిక ప్రకారం 48% పాఠశాలల్లో నేటికి త్రాగునీటి వసతి లేదు, 5.4% పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని కారణంగానే గతంలో ఉదా:-దమ్మాయిగూడ గవర్నమెంట్ స్కూల్ ల్లో గత రెండు సంవత్సరాల క్రితం అంబేద్కర్ నగర్ కు చెందిన 4వ తరగతి చదువు తున్న ఇందు అనే బాలిక చెరువులో పడి మృతి చెందింది ఇలా రాష్టంలో మరెన్నో సంఘటనలు పాఠశాలల్లో అవస్థాపన సౌకర్యాలు, మౌళికవసతులు కల్పించకుండా ఫలితాలు ఆశించడం సరైనది కాదు, ప్రతీ తరగతికి ఒక ప్రత్యేక గది, ప్రతీ సబ్జక్టుకి ఒక ఉపాధ్యాయుడు, ఉన్నప్పుడే బోధన-అభ్యసన ప్రక్రియ సత్ఫలితాన్ని ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు పాఠశాలలో తమ పిల్లలకు రక్షణ కూడా కోరుకుంటారు, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల అమ్మాయిలు విద్యకు దూరం అవుతున్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిపోవడానికి ఇదొక కారణం!!.పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని నియమించకపోవడం క్లరికల్ పనిని కూడా ఉపాధ్యాయులే చేయడం వల్ల విద్యా నాణ్యత తగ్గిపోతుంది ప్రభుత్వ బడుల్లో 8వ తరగతి విద్యార్థులు 2వ తరగతి పాఠం కూడా చదవలేకపోవడానికి ఇదొక కారణం!! పట్టణాలు, గ్రామాలల్లో పాఠశాలలు మినహా ఇతర అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వీపర్, అటెండర్ వంటి సహాయ సిబ్బంది ఉంటారు, అదే పాఠశాలల్లో మాత్రం ఎటువంటి సహాయ సిబ్బంది వుండరు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధనపై పూర్తిగా దృష్టి పెట్టాలంటే వీరికి సహాయ సిబ్బందిని ఇవ్వాలి, పాఠశాలల్లో ఇటీవలి కాలంలో ఆన్లైన్ పని పెరిగిన నేపద్యంలో వీరికి క్లర్క్ పోస్టులని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ప్రయివేటు పాఠశాలలు తల్లిదండ్రులను అప్పులపాలు చేస్తున్నాయి, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా ఇక్కడ కూడా విద్య నాణ్యత అంతంత మాత్రంగానే ఉంది, అసర్ నివేదిక ప్రకారం వీటిలో విద్యా నాణ్యత ప్రభుత్వ పాఠశాలలతో పోల్చితే స్వల్పంగా మాత్రమే మెరుగ్గా ఉంది, ప్రభుత్వాలు పథకం ప్రకారం గవర్నమెంటు బడులను మూసివేసే ప్రయత్నం చేస్తూ ప్రయివేటు పాఠశాలలను ప్రోత్సహిస్తున్నాయి,తల్లిదండ్రులు కూడా ప్రయివేటు వైపే మొగ్గుచూపడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవారి సంఖ్య తగ్గింది ఇదే అంశాన్ని అసర్ నివేదికలో కూడా పేర్కొన్నారు. గతంలో 5వ తరగతి లోపే భూగోళం అక్షంశాలు, రేకాంశాలు సముద్రాలు, ఖండాలు, జాతీయోద్యమం, జాతీయోద్యమ నాయకులు వంటి అనేక అంశాలపై ప్రాథమిక భావనలు ఉండేవి, ఇవేగాక మానవ శరీరం అంగాలు వాని విధులు వంటి అనేక అంశాలు ప్రాథమిక స్థాయిలోనే బోధించేవారు. ఇప్పుడు వీటన్నింటినీ సిలబస్ లో విస్మరించారు ఫలితంగా విద్యార్థులలో విజ్ఞాన తృష్ణ తగ్గిపోయిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొనాలి, నాణ్యమైన విద్య అందించినపుడే దేశాభివృద్ధి సాధ్యమౌతుంది. బడ్జెట్ లో విద్యారంగానికి ఇరవై శాతం కేటాయింపులు ఉండాలి. ప్రభుత్వ బడులల్లో అన్నివసతులు కల్పించాలి, బోధనేతర సిబ్బందిని నియమించాలని,ఉపాధ్యాయులకు పాఠాలు బోధించే విధి తప్ప ఇతర పనులు అప్పగించరాదు ఇందుకోసం ప్రతీ పాఠశాలకు ఒక క్లర్క్ పోస్టును మంజూరు చేయాలి. ప్రతీ పాఠశాలలో ఆట స్థలం , మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి కల్పించాలి. భవిష్యత్ తరానికి ఉపయోగపడే విదంగా వృత్తివిద్యా పాఠ్యంశాలను ప్రాథమిక స్థాయిలొనే చేర్చాలి. అప్పుడే విద్యార్థులలో విజ్ఞాన తృష్ణ అభివృద్ధి చెందుతుంది.ప్రవేట్ విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం ప్రజల నుండి 10 వేల కోట్ల రూపాయల దోపిడీ చేస్తున్నాయి వ్యాపారం చేస్తున్నాయన్నారు. 30% ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని,అందరూ చదువుకుంటే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది నేరాలు తగ్గిపోతాయన్నారు. ఇంతకుముందు ఈ రాష్ట్రాన్ని పాలించినటువంటి వాళ్ళు ఇప్పుడు పాలిస్తున్నటువంటి వాళ్ళు వీళ్ళందరికీ ఓటేసినటువంటి వాళ్ళం అందరం కొంచెం సిగ్గుపడదాం!!

# మాగనూరు ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యేనే

- గత ప్రభుత్వ హాయంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినా వంట ఏజెన్సీని రద్దు చేయలేదు
- గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కాగితాలకే పరిమితం
- కాంగ్రెస్ పాలనలో పట్టాలెక్కిస్తున్నామన్న నేతలు



నారాయణపేట,మార్చి 28, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. మాగనూర్ ఫుడ్ పాయిజన్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అని, గత ప్రభుత్వ హయాంలోనే ఫుడ్ పాయిజనింగ్ జరిగినా అప్పుడే వంట కాంట్రాక్ట్ వ్యక్తులపై చర్యలు తీసుకోలేదని, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అప్పుడే సదరు కాంట్రాక్టర్ ను తొలగించాలని నిరసన తెలిపినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ పునరావృతం అయ్యేది కాదని అన్నారు.ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆగమేఘాల మీద స్పందించి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి సరైన చికిత్స అందించారని, ఈ ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే గత 20 ఏళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగనందునే... స్థానికుడైన వాకిటి శ్రీహరిని ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని అన్నారు. గతంలో అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందని, వారి హయాంలో ఎందుకు సంగంబండ బండరాయి పగలగొట్టలేదని, వంద పడకల ఆసుపత్రి ఎందుకు నిర్మించలేదని, మక్తల్ లో కోర్టు ఎందుకు ప్రారంభం కాలేకపోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాగితాలకే పరిమితమైన అభివృద్ధిని తాము పట్టాలెక్కిస్తున్నామని, గత ప్రభుత్వంలో చేసినట్టుగా కేవలం శంకుస్థాపనకే పరిమితం కాబోమని, అన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా వారికి నర్వలో జూనియర్ కాలేజ్ ప్రారంభించాలని ఎందుకు అనిపించలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్వ జూనియర్ కాలేజీ అనుమతులు వచ్చి త్వరలో ప్రారంభం కానుందాని తెలిపారు. డయాలసిస్ సెంటర్ సైతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అందుబాటులోకి వచ్చినా.. మక్తల్ లో మాత్రం ఏర్పాటు కాలేదని, కాంగ్రెస్ పాలనలోనే మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకున్నామని, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటులో జాప్యం జరిగిందని కేవలం 15 రోజుల్లో అన్ని పూర్తి చేసి డయాలసిస్ సెంటర్ సేవలను మక్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఇక మాగనూరు మండలం అచ్చంపేట, కృష్ణ మండలం గురజాల్ ఇలాంటి ఎన్నో గ్రామాలకు గత 20 ఏళ్లలో కనీసం బీటీ రోడ్లు వేయలేకపోయారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు అనుమతులు వచ్చి వారికి రవాణా సౌకర్యం సాలభ్యం గా మారుతోందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు దిశగా మంత్రి జూపల్లిని తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. త్వరలోనే అన్ని మండలాలకు సబ్ స్టేషన్లు మంజూరు కానున్నాయని, ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న నారాయణపేటకు రహదారి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కేవలం పద్నాలుగు నెలల్లోనే మూడు కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని, ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ మేరకు నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి విషయంలో సహకరించాలని, కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని ఎమ్మెల్యే స్వీకరిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎవరైనా అవాకులు చవాకులు పేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, చిన్న నర్సిములు, మందుల నరేందర్, వాకిటి శ్యామ్, రవికుమార్, అశోక్ గౌడ్, శేఖర్ , బహదూర్, రాములు,ఆనంద్, రాము ,రత్న కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీలో సెలెక్ట్ అయిన రైతు బిడ్డ



నారాయణపేట మార్చి 28,( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామానికి చెందిన దేశ సేవ కై లక్ష్యం గా ఆర్మీకి సెలెక్ట్ అయ్యాడు. తీలేరు గ్రామానికి చెందిన ఈడిగి ఆంజనేయులు రాధమ్మ ల దంపతుల కుమారుడు గిరీష్ కుమార్ గౌడ్ దేశ రక్షణ కోసం ఆర్మీలో ఎంపిక కావాలని పట్టుదలతో సాధన చేసి ఎంపికయ్యాడు. ఆర్మీకి ఎంపిక కావడంతో తీలేరు ప్రజలు అభినందించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ కార్యవర్గ సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి



నారాయణపేట, మార్చి 28( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండలం గార్ల పహాడ్ గ్రామంలో మైనార్టీ సోదరులకు రాఘవ రెడ్డి అడ్వకేట్ మరియు జావేద్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీపీసీసీ కార్యవర్గ సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మైనారిటీ సోదరులు, గ్రామ పార్టీ నాయకులు మల్లికార్జున్ గౌడ్, వెంకట్ రెడ్డి,మల్లేష్ గౌడ్,దస్తగిరి,గోపాల్,హనుమంతు,వెంకటేశ్, రాజశేఖర్ గౌడ్,నారాయణ, రవి,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర చిన్న తరహా గ్రానైట్ పరిశ్రమల అధ్యక్షులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



ఖమ్మం మార్చి 28, ( నగర నిజం బ్యూరో ): హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ రాష్ట్ర చిన్న తరహా గ్రానైట్ పరిశ్రమల అధ్యక్షులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రాష్ట్రంలోని గ్రానైట్ సమస్యలు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం : పోస్టల్ ఇన్సూరెన్ నగదు రూ 1,23,000 పోస్టల్ ఇన్స్పెక్టర్ పడాల శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేత.



ఖమ్మం : మార్చి 28, ( నగర నిజం బ్యూరో): నేలకొండపల్లి మండలంలోని మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన చెవుల తిరుపతమ్మ పేరుతో ప్రతి నెల పోస్టల్ ప్రీమియం రూ.699చొప్పున 33 నెలలకి రూ23,000మాత్రమే చెల్లించారు.ఆమె అనారోగ్యంతో చనిపోవడం వలన భర్త చెవుల శ్రీనుకి పోస్టల్ ఇన్సూరెన్స్ నగదు రూ1,23,000 మొత్తాన్ని పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఎంఓలు నాగేశ్వరరావు, లక్ష్మణ్ రావు, మండ్రాజూపల్లి పోస్ట్ మాస్టర్ అజయ్ కుమార్, పోస్ట్ మాన్ అనూష, తిరుమలపురం పోస్ట్ మాస్టర్ సుచిత, గ్రామస్తులు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ పోస్టల్ ఇన్సూరెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా జంగిపెల్లి మహేశ్వరరావు నియామకం



ఖమ్మం : మార్చి 28, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ డా మామిడి సుదర్శన్ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య ల ఆదేశాల మేరకు రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కొర్నేల్ ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా జంగిపెల్లి మహేశ్వరరావు నియమించడం జరిగింది . ఈ సందర్భంగా జంగిపెల్లి మహేశ్వరరావు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మన తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మరియు వారి మంత్రివర్గం సమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేసి వెంటనే సర్వే చేయించి అసెంబ్లీ ద్వారా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని అన్నారు . అదేవిధంగా ఎస్సీ వర్గీకరణను అమలుపరచే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు భారతదేశంలోని 33 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి. ప్రభుత్వం కమీషన్ వేసి ఎస్సీ వర్గీకరణ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు . నా నియామకానికి సహకరించినటువంటి టి.సి.సి.సి. కార్యదర్శి దళితర్న దబ్బెట రమేష్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సందుల సారన్న జంగిపెల్లి రవి , భద్రునాయక్ , డేగల్ల నాగేశ్వర్ రావు ఆరెంపుల లక్ష్మన్ చల్లా శ్రీకాంత్ దేవళ్ల శ్రీను మక్కాల నారాయణ రాయబారపు విక్రం ఆకుల రాజు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు కోయిలకొండలో పేట ఎమ్మెల్యే పర్యటన



నారాయణపేట,మార్చి 28, ( నగర నిజం):నేడు శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు కోయిలకొండ మండలం మోదీపూర్ గ్రామంలో స్వయంభూ ఆంజనేయ స్వామి ఉత్సవాల్లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొంటారు.కావున పార్టీ ప్రజాప్రతినిధులు వివిధ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, పాత్రికేయ మిత్రులు హాజరు కాగలరు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నారాయణ పాఠశాలలో వేడుకగా “అమ్మకు వందనం”

- కుటుంబ వ్యవస్థకు పునాది అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలి ఏ.జి.ఎం రాంకీ






ఖమ్మం : మార్చి 28, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : స్థానిక జమ్మిబండ నారాయణ పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యురాలు రేఖ అధ్యక్షతన అత్యంత వేడుకగా హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిని గౌరవంగా వేదిక వద్దకు తీసుకువచ్చి ఆమె కాళ్లు కడిగించడం అంటే బిడ్డలకు తల్లిని గౌరవించే సంస్కతిని బోధించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఈ సందర్భంగా అమ్మకు వందనం అనే స్లోగన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు తమ మాతృమూర్తులకు పాదపూజ చేసి శాలువా పూలతో ఘనంగా సత్కరించి ఆశ్చర్యకరమైన బహుమతులు అందచేసి వారిపై తమ ప్రేమను చాటుకున్నారు . విద్యార్థులు తమ తల్లితండ్రుల గొప్పతనాన్ని వివరిస్తూ వారి ప్రేమపూర్వక ఆశీర్వచనాలు తీసుకోవడం అందరి హృదయాలను అమితంగా కదిలించింది . తల్లితండ్రులు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలో తల్లితండ్రుల ప్రాముఖ్యతను తెలిపే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం ఈ వేదికపై తమ పిల్లల ప్రేమపూర్వక పలుకులు వింటుంటే తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని , కన్నీళ్లు తుడుచుకుంటూ అనాదభాష్పలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ నేటితరానికి ముఖ్యంగా తమ పిల్లలకు మానవతా విలువలు వృద్ధి చేసే ఈ 'అమ్మకు వందనం కార్యక్రమం అద్భుతమని , నారాయణ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నారాయణ పాఠశాలల ఏ.జీ.ఎం యోగ రాంకీ పాల్గొని మాట్లాడారు . అమ్మను గౌరవించడాం వలన మన కుటుంబ వ్యవస్థ శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు అని ప్రస్తుత సమాజంలో కనుమరుగయిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ విలువలతో కూడిన విద్యను నైతిక ప్రవర్తను విద్యార్థులకు అందించడంలో తమ నారాయణ విద్యాసంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అమ్మ ప్రేమ అనంతం అమ్మ మాట అమృతం అమ్మ కరుణ అపారం అమ్మ అనే మాటే అనిర్వచనీయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్.ఐ క్రాంతి ఈ టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్ ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ వినోద ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ ఏ ఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

## స్థానిక లంబాడీ కాలనీలోని అక్రమ కట్టడం వలన మృతి చెందిన ఉపేందర్ కామేష్ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలిని రాష్ట్ర అధ్యక్షుడు కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్



ఖమ్మం : మార్చి 28, ( నగర నిజం బ్యూరో ):ఉపేందర్ కామేష్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ కోరారు . భద్రాచలం పట్టణంలో 6వ అంతస్తుల భవనం కుప్పకూలి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకొని నష్టపరిహారాన్ని ప్రకటించలని డిమాండ్ చేశారు . అనుమతులు లేకుండా పాత భవనం మీద ఆరెంతస్తులు బిల్డింగ్ ని నిర్మిస్తున్న యజమాని ఇంటికి రోజువారి కూలీ పనులకు వెళ్లి మరణించారు . వారి మరణానికి కారకులైన బిల్డింగ్ యజమాని తక్షణమే అరెస్టు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణానికి సహకరించిన భద్రాచలం గ్రామపంచాయతీ ఆఫీసర్స్ నీ తక్షణమే విధుల నుంచి తొలగించాలని , మరణానికి కారకులైన బిల్డింగ్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరణించిన వారి కుటుంబాలకు యజమాని వద్ద నుండి న్యాయం జరిగేలా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.సంపత్ జిల్లా అధ్యక్షులు డి.కిరణ్ రాష్ట్ర మహిళా నాయకురాలు కనుకు రాధా కృష్ణ బాబు కోటేశ్వరరావు వెంకన్న వీరస్వామి మధు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

- దరఖాస్తు ప్రక్రియను ఏప్రిల్ 30 వరకు పొడిగించాలి
- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత
- కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి.మల్కయ్య.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగరనిజం : రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డ్ నిబంధన తొలగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి మల్కయ్య అన్నారు. రాజీవ్ యువ వికస్ పథకంలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించి,ఏప్రిల్ 30 వరకు పొడగించాలని శుక్రవారం నాడు యాలాల మండల తహసీల్దార్ కు , కేవీపీస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కొద్ది రోజులు మాత్రమే ఉంది.అదేవిధంగా ఉగాది సెలవులు,రంజాన్ సెలవులు రావడం వలన,వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా, కులం, ఆదాయం సర్టిఫికెట్స్ ఆలస్యం అవుతున్నాయి.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి సమస్యను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ నెల చివరినాటికి పొడిగించాలని,కేవీపీస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రులు రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారుకానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకుచేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది.ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆనెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకులు చాలా మంది నిరాశ తో వెనుతిరుగుతున్నారు.కావున వెంటనే ప్రభుత్వం రేషన్ కార్డు లేకపోయినా అప్లికేషన్ పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.అందువల్ల ఎస్సీ, ఎస్టి, బీసీ ,మైనార్టీ,ఓబీసీ యువతి యువకులకు మేలు జరుగుతుందని అని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీస్ నాయకులు కొప్పుల నర్సిములు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల నాయకులు మెట్లి కృష్ణ, బీస్పీ తాండూర్ ఉపాధ్యక్షులు,క్రిష్ణయ్య గౌడ్,లబ్ధిదారులు, యువకులు,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి

- జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగరనిజం : పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యలయం లోని కాన్ఫెరెన్స్ హాల్ నందు కో-ఆపరేటివ్ సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పోలీస్ అధికారులు, మరియు ఇతర అధికారులు హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా, కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా గత సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాలు, అందించిన సేవలు, మరియు భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సమగ్రంగా చర్చించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. పోలీస్ సిబ్బందికి అకాల మరణం, ప్రమాదాలు, లేదా ఇతర అత్యవసర సందర్భాలలో కో-ఆపరేటివ్ సొసైటీ నుండి ఆర్థిక సహాయం అందించబడుతుందని వివరించారు. అలాగే, సిబ్బంది రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక సహాయం, పిల్లల విద్యా సహాయం, వైద్య సేవలు, మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కాగా, సొసైటీ బాడీ మెంబర్స్ భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలు, కొత్త ప్రణాళికలు, మరియు అమలు విధానాలపై ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ గారు సూచించారు.ఇట్టి సమావేశం ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సరం ఆడిట్ ఆమోదించడం జరిగింది అని,పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ టివి హనుమంత్ రావు ,ఏఓ జోతిర్మని ,ఏఆర్ డిఎస్పి వీరేశ్, డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు ,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ టి.అశోక్, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## -తొండుపల్లిలో ట్రాఫిక్ సమస్యకు ఆక్రమణలే కారణం - బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్

- నేషనల్ హైవే సర్వీస్ రోడ్లపై వెలసిన ఫుట్ పాత్ దుకాణాలను తొలగించాలని డిమాండ్
- నేషనల్ హైవే పై తక్షణమే సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలని కొండా పరమేష్ గౌడ్ డిమాండ్










రాజేంద్రనగర్, మార్చి 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పై ట్రాఫిక్ సమస్యకు పుత్పాత్ స్థలాల ఆక్రమణ ప్రధాన కారణమని బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ఆరోపించారు. జాతీయ రహదారిని అనుకొని ఉన్న సర్వీస్ రోడ్లను ఎవరికివారు ఇష్టానుసారంగా ఆక్రమించుకొని ఫుత్ పాత్ దుకాణాలను నెలకొల్పడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు తొండుపల్లి వద్ద జాతీయ రహదారి విస్తరణకు అడ్డంకిగా మారిన మతపరమైన కట్టడాలను వెంటనే తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తిస్థాయిలో జరగలేదని పరమేష్ గౌడ్ పేర్కొన్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న మతపరమైన కట్టడాలు రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారాయని ఆయన చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తొండుపల్లి ప్రాంతాన్ని సందర్శించి రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిన మతపరమైన కట్టడాలను తొలగించాలని అధికారులకు సూచించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆయన వాపోయారు. మరోవైపు తొండుపల్లి వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారికి ఇరువైపులా ఇష్టానుసారంగా సర్వీస్ రోడ్లను ఆక్రమించుకొని వ్యాపార దుకాణాలను నెలకొల్పినప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకంజ వేస్తున్నారని కొండా పరమేష్ గౌడ్ ఆరోపించారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్ల ఆక్రమణ విషయంపై తాము అనేకసార్లు శంషాబాద్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. సర్వీస్ రోడ్లను ఇష్టానుసారంగా ఆక్రమించుకొని ఫుత్ పాత్ దుకాణాలు నెలకొల్పుతుండడంతో తొండుపల్లి వద్ద ట్రాఫిక్ సమస్య జటిలంగా మారుతోందని పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే తొండుపల్లి వద్ద నేషనల్ హైవే సర్వీస్ రోడ్లను ఆక్రమించుకొని నెలకొల్పిన ఫుత్ పాత్ దుకాణాలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లను పూర్తిస్థాయిలో విస్తరిస్తే తొండుపల్లి వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని పరమేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

# కోమటిబండ గ్రామంలో అక్రమ మైనింగ్



గజ్వేల్ మండలం, మార్చి ,28,(నగర నిజం): కోమటిబండ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఫంక్షను హాల్ ప్రక్కన అక్రమంగా ఎటువంటి పరిమిషను లేకుండా మట్టి త్రవ్వకాలు జరుపుతున్నారు ఈ మట్టిని వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో ఉన్న ప్రైవేట్ కంపెనీకి తరలిస్తున్నట్టు పూర్తి సమాచారం ఇట్టి విషయం తెలుసుకున్న కోమటిబండ గ్రామ బిజెపి నాయకుడు గడ్డం నవీన్ వారిని ప్రశ్నించగా నువ్వెవరు మమ్మల్ని ప్రశ్నించేది నువ్వెవరి మమ్మల్ని అడిగేది మా ఇష్టం ఉన్నట్లు చేసుకుంటాము నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో ఎక్కడ కంప్లైంట్ చేస్తావో చేసుకో అని బెదిరింపులకు దిగడం జరిగింది. గ్రామ నాయకుడు గడ్డం నవీన్ మాట్లాడుతూ అక్రమంగా గ్రామంలో మట్టి తవ్వకాలు ఎవరి అండదండలతో జరుగుతున్నాయి ఎందుకోసం జరుగుతున్నాయి అని ప్రశ్నించారు కచ్చితంగా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నటువంటి అట్టి వ్యక్తుల పైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని మట్టి తవ్వకాలు జరుగుతున్నటువంటి ప్రదేశము ఫంక్షన్ హాల్ పక్కనే కాబట్టి ఆ ఫంక్షన్ హాల్ గ్రామానికి సంబంధించినది కాబట్టి అక్కడ మైనింగ్ జరిగిన ప్రదేశంలో ఎవరైనా పడితే అక్కడే చిన్నపిల్లలు ఆడుకుంటారు వారి ప్రాణాలకి ఎవరు రెస్పాన్సిబిలిటీ అని వెంటనే మట్టి త్రవ్వకాలు ఆపాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని గ్రామ నాయకుడు గడ్డం నవీన్ హెచ్చరించారు.

## ఆరో వార్డులో భవాని నగర్ కాలనీలో విద్యుత్ సమస్యను మరియు అభివృద్ధికి ఎల్లవేళల ముందు ఉంటా కౌన్సిలర్ హేమాదేవేందర్ ముదిరాజ్



షాద్నగర్ ప్రతినిధి మార్చి 28 నగర నిజం ప్రజా సంక్షేమమే ధ్యేయం భవాని నగర్ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ వీరమోని హేమాదేవేందర్ ముదిరాజ్. కాలనీ అభివృద్ధి ధ్యేయంగా మున్సిపల్ నిధులకు తోడుగా తన సొంత నిధులతో అభివృద్ధికి మరో ముందడుగు వేసిన కౌన్సిలర్ హేమా దేవేందర్. గురువారం కొత్తూరు పురపాలికలోని ఆరవ వార్డు భవని నగర్ కాలనీలో రెండు విద్యుత్ లైన్లు ఒకదానిపై నుండి మరొకటి వెళ్లడంతో పెద్దగా గాలి వచ్చినప్పుడు ఒకదానికి ఒకటి తగిలి షార్ట్ సర్క్యూట్తో వీధిలైట్లు కాలనీలోని టీవీలు ఫ్రిజ్లు కాలిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి సమాచారం కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ కి తెలియడంతో వెంటనే స్పందించి తన సొంత నిధులతో రెండు విద్యుత్ స్తంభాల లైన్లను ఒకదానికి ఒకటి తగలకుండా ఇనుపరాడ్ల సహాయంతో విద్యుత్ అధికారులతో లైన్లను వేరుచేసి షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులతో సంప్రదించి వీధి లైట్లు తెప్పించి దానికి సంబంధించిన సామాగ్రి తన సొంత నిధులతో తెప్పించి విద్యుత్ సమస్యను పరిష్కరించారు. కాలనీకి సంబంధించి సమస్యలను అధికారుల సహాయంతో పాటు తన సొంత నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్న కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ కి కాలనీవాసులు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ వెంకటేష్ మున్సిపల్ ఎలక్ట్రిషన్లు ఎం రాజు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగున నిలిచిన మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది
- ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో ప్రాధాన్యత కల్పిస్తున్నాం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,28,(నగరనిజం): సమాజంలో అట్టడుగుల నిలిచిన మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీల అభ్యున్నతి అంటే భవన నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు కాదని, ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి తీర్చిదిద్దడంతోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కుల గణన చేపట్టి మైనార్టీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వగా, రిజర్వేషన్లు, ఉద్యోగాలు, విద్య, సంక్షేమ పథకాల అమలులో అవకాశం కల్పించే%శీ%దుకు కుల గణన ఎంతో తోడ్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని తమ హయాంలో జరగనివ్వమని, మైనార్టీ డిక్లరేషన్ లో భాగంగా మైనార్టీ సబ్ ప్లాన్ అమలు చేసే అవకాశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. దేశంలో అన్ని మతాలు, కులాలతోపాటు మైనార్టీల రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని అన్నారు. మైనార్టీల ఆర్థిక ఉద్ధరణ, సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా గజ్వేల్ మైనార్టీలు ఏ సమస్య ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చని వివరించారు

# చేగుర్ గ్రామంలో రైతులకు అందుబాటులో సహకార సంఘం చైర్మన్ గొర్లపల్లి అశోక్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 28 నగరనిజం: నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చేగూరులో గురువారం నాడు మహాజన సభ మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా గొల్లపల్లి అశోక్ అధ్యక్షతన మహాజనసభ అంశాలను ఒక్కొక్కటిగా వివరించి తెలియపరిచారు మహాజన సభకు సంబంధించి వార్షిక నివేదికను సంఘ కార్యదర్శి ఎం వెంకటయ్య చదివి వినిపించగా పాలకవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు మున్నూరు పద్మారావు, బండి మల్లేష్, సలిబిండ్ల మర్రెడ్డి, రామావత్ పాండు, చిర్రా నర్సింలు, పాలకొండ చంద్రశేఖర్ మరియు మహాజన సభకు హాజరైన రైతులందరూ సభ్యులు అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించినైనది రైతులకు సకాలంలో లోన్లు ఇచ్చుట మరియు మొండిబకాయలను వసూలు చేయు విషయమై సంఘంలో మెంబర్షిప్ గురించి చర్చించినారు సకాలంలో అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించే రైతులకు వడ్డీ రాయితీ ఉంటుందని అధ్యక్షుల వారు తెలియపరిచారు ఎరువులు కూడా సకాలంలో అందిస్తున్నారు విత్తనాలు కూడా ఈ సంవత్సరంలో రైతులకు అందుబాటులో ఉంచుతామని అధ్యక్షులవారు తెలియపరిచారు సంఘ లావాదేవీలు టర్నోవర్ 10 కోట్లు గా ఉన్నదని అధ్యక్షులవారు తెలియపరచారు.

# గ్రీన్ టీఎంటీ బార్‌ను ట్రిమెట్రో గ్రూప్‌కు అందజేసిన ఆర్స్ స్టీల్




హైదరాబాద్ /నగరనిజం : స్థిరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో ముందడుగుగా, ఆర్స్ స్టీల్ ఒడిశాలోని భువనేశ్వర్లో ఎపిక్ గ్రూప్ నిర్మిస్తున్న అత్యాధునిక తయారీ సౌకర్యానికి భారతదేశపు మొట్టమొదటి గ్రీన్ టీఎంటీ బార్‌ను ట్రిమెట్రో గ్రూప్‌కు అందించింది.ఈ ప్రాజెక్టు భారతదేశ నిర్మాణ రంగంలో పర్యావరణ అనుకూలమైన భవన నిర్మాణ పద్ధతులు, అత్యాధునిక సాంకేతికత, నెట్-జీరో లక్ష్యాలపై నిబద్ధతను సూచిస్తుందని ఆర్స్ స్టీల్ ప్రతినిధి అశ్వని కుమార్ భాటియా, ఎపిక్ ప్రతినిధి రంజన్ మహతని తెలిపారు.ఎపిక్ గ్రూప్ హరిత ఉత్పాదక సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ?377 కోట్ల పెట్టుబడి పెట్టిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు ఆర్స్ స్టీల్ అల్ట్రా తక్కువ ఉద్గార టీఎంటీ బార్లను అందించగా, టెక్నాలజీ-ఆధారిత స్టార్టప్ సెంట్రా వరల్డ్ ఇందుకు మద్దతుగా నిలిచిందన్నారు.తక్కువ ఉద్గార తీవ్రత కలిగిన ఉక్కు జాతీయ ప్రమాణాల ప్రకారం 5 స్టార్ రేటింగ్ పొందేలా ఆర్స్ స్టీల్ అర్హత సాధించిందని తెలిపారు. ఆర్స్ స్టీల్ టీఎంటీ బార్‌లు జాతీయ సగటుతో పోలిస్తే నాలుగు రెట్లు పచ్చగా ఉంటాయని, వాటిని దేశంలో అత్యల్ప ఉద్గార ఉక్కు ఉత్పత్తిదారుల జాబితాలోకి చేర్చాయని వెల్లడించారు.గ్రీన్ స్టీల్‌ను ఎంచుకోవడం ద్వారా, ఎపిక్ గ్రూప్ తమ భవన నిర్మాణ కార్బన్ ఉద్గారాలను సుమారు 20 శాతం తగ్గించిందని పేర్కొన్నారు.

# హయత్‌నగర్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఏడాదిన్నర కఠిన కారాగార శిక్ష

హయత్‌నగర్/ నగరనిజం: మద్యం మత్తులో నిర్లక్ష్యంగా ఆటో నడిపి గర్భిణీ మహిళ మృతికి కారణమైన కేసులో నిందితుడికి ఏడాదిన్నర కఠిన కారాగార శిక్ష విధించారు.హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో చోటుచేసుకున్న ఈ ఘటనలో ఓరుగంటి సుభాష్ అనే ఆటో డ్రైవర్ తాగిన మైకంలో ఆటో నడిపి రోడ్డు దాటుతున్న జంటను ఢీకొన్నాడు. ఈ ఘటనలో గర్భిణీ మహిళతో పాటు ఆమె గర్భంలోని శిశువు మృతిచెందారు. ఈ కేసు నేరం సంఖ్య 542/2017 గా నమోదు చేసి విచారణ చేపట్టిన హయత్‌నగర్ పోలీసులు, నిందితుడిపై భారత దండన చట్టం విభాగం 304 కింద కేసు నమోదు చేశారు.ఈ కేసు ఎల్‌బీ నగర్‌లోని ప్రథమ అదనపు జిల్లా న్యాయస్థానానికి వెళ్లగా, న్యాయమూర్తి మార్చి 27, 2024న నిందితుడిని దోషిగా నిర్ధారించారు. అనంతరం భారత దండన చట్టం విభాగం 304(ఎ) ప్రకారం ఏడాదిన్నర పాటు కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు రూ. 500 జరిమానా విధించారు. ఈ కేసులో అదనపు ప్రజా అభియోజకురాలు కె.వి. బీనా వాదనలు వినిపించారు.

# చైతన్యపురి స్టేషన్ పరిధిలో అదనపు కట్నం కోసం భార్యను వేధించి, ఆమె మృతికి కారణమైన కేసులో నిందితుడికి జీవితఖైదు





చైతన్యపురి /నగరనిజం: చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో పెళ్లి అయిన మరుసటి రోజునుంచి భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తూ, భౌతిక దాడులకు పాల్పడి, ఆమె మృతికి కారణమైన కేసులో నిందితుడికి జీవితఖైదు శిక్ష విధించారు.నేరం సంఖ్య: 730/2017 కింద నమోదు చేసిన ఈ కేసులో నిందితులు కలిమెర ఆనంద్ కుమార్ (27) మరియు కలిమెర భారతమ్మ (45) లను ఎల్ బి నగర్ గౌరవ అదనపు జిల్లా న్యాయమూర్తి (మూడో) కోర్టు దోషులుగా నిర్ధారించింది. న్యాయస్థానం నిందితుడు ఆనంద్ కుమార్‌కు జీవితఖైదు, భారతమ్మకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది.ఈ కేసులో అదనపు ప్రజా అభియోగాధికారి డి. రఘు వాదనలు వినిపించగా, కోర్టు యుక్తమైన విచారణ అనంతరం ఈ తీర్పును ప్రకటించింది.

# టీయూడబ్ల్యూజే-ఐజేయూ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్ కు సన్మానం



చండూరు /నగరనిజం: తెలంగాణ పనిచేస్తున్న జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) నియోజకవర్గ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్ నియామకమైన సందర్భంగా చండూరు మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, గౌరవ సలహాదారులు గంజి బిక్షం, గంజి అశోక్ కుమార్, చిలుకూరి మణికుమార్, కిరణ్ కుమార్, చిరంజీవి, సూరపల్లి రాఘవేంద్ర, రవి, భాస్కర్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి



బడంగ్పేట్ మార్చి 28 (నగరలినిజం) మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ముఖేష్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటి టాక్స్ లు తగ్గించాలని రెండో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టిన బిజెపి శ్రేణులు వీరికి సంఘీభావంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, మహేశ్వరం కాంటెస్ట్ ఎమ్మెల్యే అందేల శ్రీరాములు యాదవ్ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాణి రుద్రమదేవి మీడియాతో మాట్లాడుతూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలు ఇంటి పనులు కట్టలేక నానా ఇబ్బంది పడుతున్నారని ఆమె ఆవేదన చెందారు. మాదాపూర్, కొండాపూర్ జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లో ట్యాక్స్ లు ఎలా ఉన్నాయో ఈ మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా అలాగే ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ కార్పొరేషన్ లో ఎక్కడో దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారు వారికి ఇంటి టాక్స్ లు కట్టాలంటే నరకం అనుభవిస్తున్నారని ఆమె అన్నారు. మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఏం చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కల్వకుంట్ల కుటుంబానికి దోచిపెడుతుంటే రేవంత్ రెడ్డి సోనియాకు కప్పం కడుతున్నారు వీరిద్దరు కలిసి ప్రజలను టాక్స్ ల రూపంలో జలగల్లా రక్తం పీలుస్తున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రజల ఓట్లు కావాలి తప్ప ఇంటి టాక్స్ లు తగ్గించి వారికి న్యాయం చేసే ఆలోచన లేదని ఆమె అన్నారు. పాతబస్తీ, చంద్రాయన్ గుట్టలో ఇంటి పన్నులు వసూలు చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు గత ప్రభుత్వానికి లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.మహేశ్వరం నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే అందేల శ్రీరాములు మాట్లాడుతూ మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇంటి టాక్స్ ల గురించి మా కార్పొరేటర్లు మున్సిపల్ ఆఫీసు సర్వసభ్య సమావేశంలో ఎన్నోసార్లు ప్రశ్నించడం జరిగింది మీడియాను కూడా లోపలికి అనుమతించలేదని వారు తెలిపారు. ఈ మహేశ్వరం నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఎమ్మెల్యేను గెలిపిస్తే వెంటనే ట్యాక్సు తగ్గిస్తామని తెలిపారు. ఎలక్షన్ల ముందు సబితా ఇంద్రారెడ్డి నన్ను మరోసారి గెలిపిస్తే ఇంటి టాక్సు వెంటనే తగ్గిస్తామని నన్ను నమ్మండి అని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గెలిచి ఇప్పుడు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఎం బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, సూల ప్రభాకర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాములు, విక్కీ సాగర్, కాశిరాం యాదవ్ జగన్ ముదిరాజ్ సుధాకర్ నేత, కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హయత్ నగర్‌లో ఇఫ్తార్ విందు సామరస్యంతో పండుగలు జరుపుకోవాలని సూచన



హయత్ నగర్ / నగరనిజం: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పాత గ్రామంలోని చిన్న మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎల్‌బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మతాలకు అతీతంగా పండుగలు సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్, భాస్కర్ సాగర్, అమీర్, నవీద్, హలీమ్, ఇతర ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# బాలాపూర్‌లో రుణమాఫీ కోసం వినతిపత్రం సమర్పించిన రైతు సంఘం



బాలాపూర్/నగరనిజం: బాలాపూర్ మండలంలో అన్ని రైతులకు రుణమాఫీ చేయాలని మహేశ్వరం శాసన సభ్యురాలికి వినతిపత్రం సమర్పించారు.బాలాపూర్ మండలంలో ఇప్పటికీ అందరికీ రుణమాఫీ కల్పించలేదని, రైతు భరోసా అందరికీ వెంటనే అమలు చేయాలని భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నరసింహ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మీర్పేట్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ, సంఘ పరిధిలోని బాలాపూర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో రైతులు తమ సమస్యలను వ్యక్తం చేశారని తెలిపారు. మొత్తం 321 మంది రైతుల కోసం రూ. 212.52 లక్షల రుణమాఫీకి ప్రతిపాదించగా, కేవలం 221 మంది రైతులకు మాత్రమే రూ. 138.72 లక్షలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. ఇంకా 140 మంది రైతులకు రూ. 73.80 లక్షల రుణమాఫీ మంజూరు కావాల్సి ఉందని, ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ అమలుకాలేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన 50 శాతం మంది రైతులకే మాఫీ చేసినట్లు తెలిపారు. గతంలో టీఆర్ఎస్ పాలనలో రైతులకు వెంటనే రైతుబంధు నిధులు అందించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయం అందించడంలో విఫలమైందని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోతుందని, వెంటనే రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్‌కు 16.12 కోట్ల నిధులు మంజూరు



హస్తినాపురం/నగరనిజం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో అభివృద్ధి పనులకు రూ.16.12 కోట్ల నిధులు మంజూరైనట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

**ప్రధాన అభివృద్ధి పనులు:**

**రూ.12.50 కోట్లు ఏపీఎస్ఈబీ కాలనీ నుంచి బైరాముల్ గూడ చెరువు వరకు వరద నీటి కాల్వ నిర్మాణం**

**రూ.89.37 లక్షలు శ్రీ రమణ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం**

**రూ.15 లక్షలు ఆర్కేఆర్ ఎంక్లేవ్‌లో బీటీ రోడ్డు మరమ్మతులు**

**రూ.30 లక్షలు భీమా నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం**

**రూ.81.50 లక్షలు అగ్రికల్చర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం**

**రూ.35 లక్షలు విజయదుర్గా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం**

**రూ.25 లక్షలు శివ సాయి నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం**

**రూ.86.75 లక్షలు దాతునగర్ రోడ్డు నం.1, వెంకటేశ్వర కాలనీ రోడ్డు నం.3, శ్రీరామ అయోధ్య కాలనీ, శ్రీ రమణ కాలనీ ఫేజ్-1లో రోడ్ల నిర్మాణం**

ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ముమ్మరంగా సాగుతున్నదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించగలం

- మహిళలు రాజకీయంగా ఎదగాలి
- వైశ్యులు ఎక్కడ ఉంటే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది
- అన్ని రంగాల్లో మహిళల కీలక పాత్ర పోషించాలి - మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



నాగోల్ / నగర నిజం : మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నాగోల్‌లోని పీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో మహిళా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి టీజీ వెంకటేష్, ఎల్బీనగర్ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాడి లక్ష్మీనారాయణ, విశ్వంభరా దినపత్రిక అధినేత కాచం సత్యనారాయణ గుప్త, స్టేట్ ఉమెన్స్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ప్రముఖ గాయని కౌసల్య తదితరులు హాజరయ్యారు.టీజీ వెంకటేష్ మాట్లాడుతూ, "ఇంటికి ఇల్లాలే అందం అన్నట్టుగా, మహిళ బాగుంటేనే సమాజం బాగుంటుంది. మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకెళ్లాలి. ఒక మహిళ విద్యావంతురాలై సమాజం కోసం తోడ్పడితే, అనేక మందిని ప్రోత్సహించే శక్తివంతమైన వ్యక్తిగా మారగలదు" అని తెలిపారు.కార్యక్రమంలో మహిళల ఫ్యాషన్ షో, తంబోలా ఆటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డా. ఉప్పల శారద, జనరల్ సెక్రటరీ కాచం సుష్మ, అదనపు జనరల్ సెక్రటరీ సామ్రాజ్యలక్ష్మి, మాజీ ప్రెసిడెంట్ అంబాల లక్ష్మి భవాని, రాయపూడి తిరుమలేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ ముజఫర్ అలి.



మొయినాబాద్, మార్చ్ 28(నగర నిజం):మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని మహమ్మద్ ఫెరోజ్, మమ్మద్ ఇమ్రోజ్, మహ్మదాఫ్రూజ్ ను కలిసి శుక్రవారం సాయంత్రం ఇంటి వద్ద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున రూబిందులో పాల్గొని ఉపవాస దీక్ష వదిలారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ ముజాఫరాలి వారితోపాటు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో 30 రోజులపాటు ఉపవాస దీక్షలు చేపడతారు. పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టినప్పుడు హిందువుల సైతం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి సోదరభావంతో ఉంటారని చెప్పారు. ఇఫ్తార్ విందులో మహమ్మద్ పేరోజ్,మహ్మద్ ఇమ్రోజ్,మహ్మద్ అఫ్రోజ్.

## చైతన్యపురి డివిజన్‌లో సీసీ రోడ్లకు మంజూరు



చైతన్యపురి/నగరనిజం: చైతన్యపురి డివిజన్‌లోని న్యూ దిల్సుఖ్‌నగర్, ద్వారకాపురం, న్యూ ఇందిరానగర్ కాలనీలలో సీసీ రోడ్లు మంజూరు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ నేత చంద్రశేఖర్ రెడ్డి, న్యూ దిల్సుఖ్‌నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ రోజా పద్మిని, సంతోష్, భాస్కర్, ద్వారకాపురం సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, అజయ్, సుబ్బారెడ్డి, అర్చన, కవిత, అనురాధ, జ్యోతి, న్యూ ఇందిరానగర్ కాలనీ అధ్యక్షుడు నరేష్, కాలనీ సభ్యులు శివ, కృష్ణ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఠాగూర్ ఉపేందర్ సింగ్ జన్మదిన వేడుకలు





కొత్తపేట /నగరనిజం: కొత్తపేట డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు ఠాగూర్ ఉపేందర్ సింగ్ జన్మదిన వేడుకలు మోహన్ నగర్‌లోని తన నివాసంలో ఘనంగా జరిగాయి. అభిమానులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకకు కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఠాగూర్ ఉపేందర్ సింగ్ మాట్లాడుతూ, తన పుట్టినరోజును అందరి సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుందర్ నారాయణ, సంగ్రం, శేఖర్, జంగారెడ్డి, మున్నాభాయ్, వజీర్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైద్య మెడికల్ అకాడమీలో నీట్ అండ్ ఐఐటిలో అడ్మిషన్లు ప్రారంభం





ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ సమీపంలోని శివగంగ కాలనీ రోడ్ నెంబర్ 1 లో వ్యవస్థాపకులు ఎం. శిరీష నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీ వైద్య మెడికల్ అకాడమీలో నీట్ అండ్ ఐఐటిలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీమతి ఎం. శిరీష మాట్లాడుతూ మా వద్ద 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గల అధ్యాపకుల చేత విద్యాబోధన ఉంటుందని అన్నారు. నీట్ షార్ట్ టర్మ్ అండ్ లాంగ్ టర్మ్, ఐఐటి షార్ట్ టర్మ్ అండ్ లాంగ్ టర్మ్ లో అడ్మిషన్లు ఉన్నాయని అన్నారు. అయితే మా వద్ద రెసిడెన్షియల్ అండ్ సెమి రెసిడెన్షియల్, డే స్కాలర్ ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు ఉన్న ఏ రోజుకు ఆ రోజు నివృత్తి చేస్తారని తెలిపారు. రోజుకు ఒక పరీక్ష ఉంటుందని, వారానికి ఒకసారి నీట్ ఫైనల్ పరీక్షలగా ఒక పరీక్ష పెడతారని, ఒక బ్యాచ్ లో 20 మంది విద్యార్థులు ఉంటారని అన్నారు. ఒక కుటుంబ సభ్యులు లాగా విద్యార్థులను తమ సిబ్బంది చూసుకుంటుందన్నారు. సుచి శుభ్రతతో కూడిన భోజన సౌకర్యం ఉంటుందన్నారు. డాక్టర్ కావాలనే కలను సహకారం చేసే లక్ష్యంగా ఈ అకాడమీని ప్రారంభించామని పేర్కొన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అడ్మిషన్ల కొరకు 7995556401, 7995556402 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ చదువుతోపాటు కేరింగ్ అండ్ హైజానిక్ ఫుడ్, ఒత్తిడికి గురైనప్పుడు యోగా, వ్యాయామాలు చేయిస్తారని మేము చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నామని తప్పకుండా నీటిలో కానీ ఐఐటీలోగాని మంచి ర్యాంకులు సంపాదించి మంచి కాలేజీలో సీటు పొందుతామని, ఎవరైనా డాక్టర్ కావాలని అనుకునేవాళ్లు ఈ అకాడమీ బెస్ట్ ఆప్షన్ అని అకాడమీ లో చదువుతున్న విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.





# అల్కాపురిలోని కులికుతుబ్షాయి మసీద్ లో ఘనంగా ఇఫ్తార్ విందు



ఆర్కేపురం/నగర నిజం : ఆర్కే పురం డివిజన్ పరిధి అల్కాపురి కాలనీ రోడ్ నెంబర్ 17 లోని కులికుతుబ్షాయి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఇఫ్తార్ విందు ఎంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 450 ఏళ్ల చరిత్ర గల మసీద్ అని, రంజాన్ సందర్భంగా ప్రతి ఏటా ఇదేవిధంగా ఘనంగా ఇఫ్తార్ విందును ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు నమాజు, పేదలకు సహాయ సహకారాలు అందించడం, సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. మత సామ్రస్యానికి ప్రతిక ఈ ఇఫ్తార్ విందని, కుల మత భేదాలను మరిచి సమాజంలో అందరు ఐక్యమత్యంగా ఉండే విధంగా ఏర్పాటు చేసే విందని అన్నారు. మాకు ఎవ్వరి వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని, మా వల్ల ఎవరికి ఇబ్బంది ఉండదని అందరం హిందూ, ముస్లిం కలిసిమెలిసి రంజాన్ వేడుకలను శాంతియుతంగా, స్నేహపూర్వకంగా నిర్వహించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ అల్లా దయవల్ల ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ అబ్దుల్ ముజీబ్ సాబ్, కమిటీ సభ్యులు ఖయ్యుం సాబ్, సుల్తాన్ సాబ్, అన్వర్ బాయ్, ఫక్రుద్దీన్, పజ్లూర్ రెహ్మాన్, ఇమామ్, అన్వర్ బాయ్ మోజాన్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా యూఏఈలో ఖైదీలకు క్షమాభిక్ష, 500 మంది భారతీయులు విడుదల




రాయికల్ టౌన్, మార్చి 28 (నగర నిజం): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో 1,295 ఖైదీలను విడుదల చేయడంతో పాటు 1,518 మందికి క్షమాభిక్ష ప్రసాదించారు.విడుదలైన వారిలో 500 మందికి పైగా భారతీయ ఖైదీలు ఉన్నారు. యూఏఈ ప్రధానమంత్రి షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ కూడా ఖైదీలకు క్షమాభిక్ష ప్రకటించారు. జైళ్ల నుంచి విడుదలైన వారిలో 500 మంది భారతీయ ఖైదీలు ఉండగా, ఈ వార్తతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- బేస్మెంట్ పూర్తి అయిన ఇండ్లకు చెల్లింపులు
- హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్




మెదక్ బ్యూరో/నగర నిజం: జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎండి విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పి.డి మాణిక్యం, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఈ. ఈ పి ఆర్ నరసింహులు, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ,సంబంధిత ఎంపీడీవోలతో హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం హౌసింగ్ ఎండి వి.పి గౌతమ్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్నవారు కాబట్టి ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ నుండి 500 స్క్వేర్ ఫీట్స్ వరకు ఇండ్లు నిర్మించుకోవచ్చు అని అదనంగా ఇంటి కొలతలతో తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు ఉపయోగించి నిర్మించిన యెడల ఉపయోగముండదని దీనివల్ల అప్పులు బారిన పడే అవకాశం ఉందని ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు గ్రామాలలో మేస్త్రీల ఇంటి నిర్మాణం, మెటీరియల్ తదితర విషయాల్లో సంబంధిత ఎంపీడీవోలు సలహాలు సూచనలు పాటించాలన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నెలకొల్పాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మెదక్ జిల్లాకు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని జనవరి 26 రోజున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మెదక్ జిల్లాలో 1242 ఇండ్లు మంజూరు కాగా వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రక్రియ ఏమాత్రం పెండింగ్ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, తెలిపారు. వెల్దుర్తి మండలం ధర్మారం క్షేత్రస్థాయి సందర్శన చేయడం జరిగిందని ఇందిర ఇండ్ల నిర్మాణ పురోగతిలో కొన్ని అంశాలను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నాలుగు విడతల గా చెల్లింపులు చేస్తుందని మొదటి విడతగా బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఉగాది పండుగ అనంతరం మొదటి విడత నిధులు మంజూరు చేస్తామన్నారు మీ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పై లబ్ధిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల పురోగతి వేగం పుంజుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికార దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ లోటుపాట్లను సవరించుకొని చర్యలు చేపట్టవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ ఇంకా వివిధ దశలలో పెండింగ్ పనులు ఎన్ని ఉన్నాయనే పూర్తి వివరాలను ఆయా ఎంపీడీవోలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందని , ఎంపీడీవోలతో సమావేశాలు నిర్వహించుకుని ఇందిరమ్మండ్ల నిర్మాణ ప్రక్రియ పురోగతి పై చర్యలు చేపడతామన్నారు. దారిద్యరేఖకు దిగువనున్న వారికి చేయూతని అందించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలో అనధికారిక సంతల పెరుగుదలపై ఆందోళన

హైదరాబాద్ /నగరనిజం : జిహెచ్ఎంసి పరిధిని దాటి ఔటర్ రింగ్ రోడ్డు లోపల వందలాది వారాంతపు సంతలు ఏర్పడి పండ్లు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు విక్రయించబడుతున్నాయి. వీటితోపాటు నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు వినియోగదారులకు పంపిణీ కావడంతోపాటు, చెడిపోయిన కాయగూరలను అక్కడే పడేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు పెరుగుతున్నాయి.ఈ పరిస్థితుల వల్ల జిహెచ్ఎంసి మున్సిపల్ సిబ్బందిపై శుభ్రత బాధ్యతలు మరింత భారంగా మారాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ విధానాన్ని అనుసరించి, ప్రత్యేకంగా 'తై బజార్' ఏర్పాటు చేసి వేలంపాట విధానం ప్రవేశపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. వేలంపాట ద్వారా సంబంధిత వ్యాపారులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవడం, నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించకుండా నియంత్రణ విధించడం సాధ్యమవుతుందని సూచిస్తున్నారు.అలాగే, కూరగాయల వ్యర్థాలను కంపోస్టింగ్ ఎరువుగా మార్చే అవకాశాన్ని కల్పిస్తే పర్యావరణ పరిరక్షణతోపాటు, మున్సిపల్ సిబ్బందిపై పనిభారం తగ్గించేందుకు సహాయపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సైబరాబాద్‌లో మైకుల అనుమతికి ఆన్‌లైన్ ప్రక్రియ

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మైకులను వినియోగించేందుకు లేదా సరఫరా చేయడానికి లైసెన్స్ మంజూరు చేయించుకునేందుకు దరఖాస్తుల ప్రక్రియను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు.ఈ క్రమంలో, మైకులను ఉపయోగించేందుకు లేదా సరఫరా చేయడానికి లైసెన్స్ పొందేందుకు ఆసక్తి ఉన్న వారు www.cyberabadpolice.gov.in వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలి.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 218 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి మార్చి 28 నగర నిజం పరుక్ నగర్ ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఎంపీడీఓ కార్యాలయంలో కేశంపెట్ తో సహా 5 మండలకు సంబందించిన 218 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 2కోట్ల 18 లక్షల 5288 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 65 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 24 లక్షల 5 వేలరూపాయల చెక్కులను మొత్తం 2 కోట్ల 42లక్షల 30,288 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్ హేమ దేవేందర్, ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, మెడికల్ షాప్ కుర్ర రవి నాయక్, చేగుర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, గుండాల సాములయ్య, ఆవుల శివశంకర్, బుగ్గ శ్రావణ్, చిర్ర నరసింహ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ మెడికల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం
- సందీప్ మెడికల్ యజమాని సందీప్ కుమార్
- చలివేంద్రాన్ని ప్రారంభించినకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి
- వికారాబాద్ పట్టణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం : సందీప్ మెడికల్ షాప్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం. సందీప్ మెడికల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వికారాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు. వేసవిలో చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఆదివారం నాడు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో సంతలు జరుగుతాయని ఈ కారణంగా వికారాబాద్ పట్టణానికి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చుకోవడానికి ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సందీప్ మెడికల్ షాప్ యజమాని సందీప్ మాట్లాడుతూ... వేసవి కాలంలో దాహంతో ఉన్నవారికి దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలంతా దప్పిక తీర్చుకోవడానికి చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని ప్రయాణికులకు, ప్రజలకు, బాటసారులకు అందించడం ఎంతో పుణ్యం అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా పెరిగిందని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. వేసవిలో 24 గంటల పాటు త్రాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. బాటసారులు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుంటామని తెలిపారు. చలివేంద్రం ఏర్పాటు నిర్వాహకులను పట్టణ ప్రజలు, ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజలు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, పట్టణ ప్రజలు నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జోరుగా కలప అక్రమ రవాణా...

- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- అక్రమ రవాణా పై అధికారుల పర్యవేక్షణ శూన్యం
- పులుమామిడి, లింగంపల్లి, నారే గూడ, అక్నాపూర్ గ్రామంలో కలప అక్రమ దందా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మర్చి 28 నగర నిజం : జిల్లాలో జోరుగా కలప అక్రమ రవాణా. అడవుల రక్షణకు ప్రభుత్వాలు పనిచేస్తుంటే.. అక్రమార్కులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా కలప తరలిస్తున్నారు. అధికారుల కంట పడకుండా ఈ చీకటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అటవీని రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. వికారాబాద్ జిల్లాలోని నవపేట్ మండలంలో పలు గ్రామాలలో, కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్కులు చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు, బొలెరో వాహనాలు, లారీల్లో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాభాలు పద్దారో అర్థం చేసుకోవచ్చునని ప్రజలు వాపోతున్నారు.

### ● కాసులు కురిపిస్తున్న కలప దందా

వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. వికారాబాద్ జిల్లా నవపేట్ మండలంలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. టన్నుల కొద్దీ కలప తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు.

### ● ఇంత జరుగుతున్నా అటవీ శాఖ అధికారులకు తెలియదా?

కలప అక్రమ రవాణాపై అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, కలప వ్యాపారులు చేతులు కలపడంతో వారి సంపాదన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతోందనే ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులకు అనుమానం రాకుండా.. అప్పుడప్పుడూ తూతూ మంత్రంగా దాడులు చేసి, కేసులు నమోదు చేస్తూ.. పెద్ద ఎత్తున కలపను పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చీకటి ముసుగులో కలప రవాణా కోనసాగుతుంది. ఇంతా జరుగుతున్నా అక్రమ కలప రవాణాను అరికట్టేందుకు అటవీశాఖ అధికారులు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు మేలుకోకుంటే భవిష్యత్తులో ఎన్ని మొక్కలు నాటినా నిష్ప్రయోజనమేనని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నరికివేత, రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**నారాయణపేట, మార్చి 28, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ముస్లిం సోదరుల ఉపవాస దీక్ష లో భాగంగా మజీద్ ఈ హంజా ఉస్సేన్ లోలి శెట్టివీర బసంత్ కుమార్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, టౌన్ ప్రసిడెంట్ సూరిటి శేఖర్, కోయిల్ కొండ రఘు, ఉస్సేన్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.**

## మెదక్ మండలం బాలనగర్ గ్రామంలో

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న హౌసింగ్ ఎండి
- వీపీ గౌతమ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం: శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల బాల్ నగర్ లో హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారుల సమస్యలను అడిగి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన కార్యక్రమంలో హౌసింగ్ ఎండివీపీ గౌతమ్ పాల్గొని మాట్లాడుతూ బాలనగర్ గ్రామంలో అర్హత గల వారికి 117 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవాలని లక్ష్యంగా ముందుకు పోతుందని తెలిపారు. వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులే ఫోటో తీసి పంపిన యెడల వారి ఖాతాలలో దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. మీ ఇంటికి ఎంత ఖర్చు అవుతుందో అంతే పెట్టుకోవాలని అదనంగా ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని హితవు పలికారు. ఇసుక ఫ్రీగా లభిస్తుందని రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే సరిపోతుందన్నారు, స్వయంగా హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ ఇందిర మైండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించడంతో క్షేత్రస్థాయిలో ఇండ్ల నిర్మాణ ప్రక్రియ సత్ఫలితాల దిశగా ముందుకు పోతుంది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ ఆర్ ఎస్ గడువు మరో మూడు నెలలు పొడిగించాలి

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కారణం కిషోర్



వికారాబాద్ జిల్లా ప్రతినిది మార్చి 28 నగర నిజం :రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ కోసం ఈ నెల 31 వరకే దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించడం సరికాదని, ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ గడువు మరో మూడు నెలలు పొడిగించాలి అని వికారాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ణం కిషోర్ ప్రభుత్వాన్ని కోరారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్చి 31తారీకు అని కట్ ఆఫ్ డేటు ప్రభుత్వం ప్రకటించడం వల్ల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తే ప్రజలు భవన నిర్మాణాలు చేసుకునే సందర్భంలో క్రమబద్ధీకరణ చేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం బలవంతంగా ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. బఫర్ జోన్ కు,ఎఫ్ టి ఎల్ కు జీవోలో కేవలం 30 మీటర్ల దూరం మాత్రమే అని ప్రకటించి ప్రస్తుతం 200 మీటర్లు వరకు అని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఆందోళనకు గురై మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కంప్యూటర్లు ఆన్లైన్ సమస్యలు తలెత్తుతున్నాయి. అధికారులు మాత్రం సర్వర్ ఆన్లైన్ సమస్యలు మేము ఏం చేయలేం అని చెప్తున్నారని చెప్పడంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారని వివరించారు. 2020 తర్వాత రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లకు కూడా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. పట్టాదారు పాస్ బుక్ మీద నాలా కన్వెన్షన్ కింద ఒక ఎకరం వరకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేలా నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ఆన్లైన్ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు ప్రత్యేక పక్కాభవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తక్కువ ఫీజులతో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- పేద ప్రజల సంక్షేమమే తమ హాస్పిటల్ ధ్యేయం
- మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించేందుకు కృషి
- లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విశ్వనాథ్

పట్టణంలో ఘనంగా లిమ్స్ హాస్పిటల్ 4 వ వార్షికోత్సవం



ఇబ్రహీంపట్నం, మార్చి 28 ( నగరనిజం ) : తక్కువ ఫీజులతో పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లిమ్స్ హాస్పిటల్ యొక్క ప్రధాన లక్ష్యమని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విశ్వనాథ్ అన్నారు. మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ హాస్పిటల్ యొక్క 4వ వార్షికోత్సవ వేడుకలు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఎండి డాక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు నిరంతరం వైద్య సేవలు అందించడంలో తమ హాస్పటల్ ముందుంటుందని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందించడానికి తమ హాస్పిటల్ కృషి చేస్తుందని అన్నారు. అది తక్కువ ఫీజులతో, అత్యాధునిక పరికరాలతో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. తన హాస్పటల్లో అన్ని వసతులతో కూడిన వైద్య పరికరాలు ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మునుముందు మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా తమ హాస్పటల్ ముందుకు పోతున్నట్లు తెలిపారు. తమ హాస్పిటల్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ హాస్పిటల్ నెలకొల్పి విజయవంతంగా 4 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా అందరికీ సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ దినేష్, డాక్టర్ రామరాజు, డాక్టర్ పి.నరేష్, డాక్టర్ అభిలాష్, డాక్టర్ లౌక్య, డాక్టర్ గౌతమ్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, మేనేజర్ కాలే భాష, ఖాదర్, పాషా, సతీష్, హాస్పిటల్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అధికారులు లంచాలు అడిగితే ఇవ్వొద్దు

- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్రంలోని పేదలందరికీ సన్నబియ్యం
- రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- తుర్కయంజాల్ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



ఇబ్రహీంపట్నం, మార్చి 28 ( నగరనిజం ) : అధికారులు ఎవరైనా లంచాలు అడిగితే ఇవ్వొద్దని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. లంచాలు అడిగితే నేరుగా తమను సంప్రదించాలని తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం యొక్క 52వ మహాజన సర్వసభ్య సమావేశం సంఘం చైర్మన్, రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన సంఘం ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు... గత ప్రభుత్వం పది సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కనీసం గత ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని అన్నారు. రైతులంతా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి, సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. తుర్కయంజాల్ సహకార సంఘం లాభాల బాటలో దూసుకెళ్లడం సంతోషం అన్నారు. రైతుల కోసం సహకార సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. రైతన్నల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రుణమాఫీ కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. త్వరలో పేదలకు సన్నబియ్యం, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు సేవా సహకార సంఘాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ... రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలన్నారు. రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే తుర్కయంజాల్ సహకార సంఘం ముందంజలో ఉందని పేర్కొన్నారు. పంటలకు మందులను పిచికారి చేసే యంత్రాలను అందుబాటులోకి తెస్తామన్నారు. రైతులకు త్వరలో కళ్ళాలను ఏర్పాటు చేస్తామన్నారు. 2025 - 26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ను ఆమోదించారు. కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, చాపల యాదగిరి, నర్సింగ్ రావు, చెక్క లక్ష్మమ్మ, శీలం లక్ష్మమ్మ, మాజీ వైస్ చైర్మన్ హరిత ధనరాజ్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్, సీఈవో రాందాస్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయానికి విరాళం శ్రీ రాఘవేంద్ర హెూటల్ యజమాని రాఘవేందర్ రూ. 51, వేల



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 28 నగర నిజం నందిగామ మండలం కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం పునర్నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవానికి దాత శ్రీ రాఘవేంద్ర హెూటల్ యజమాని రాఘవేందర్ రూ. 51, వేల అయ్యప్ప దేవాలయానికి తమ వంతు భక్తిగా విరాళాలు అందజేసిన శ్రీ రాఘవేంద్ర హెూటల్ యజమాని రాఘవేందర్ రూ. 51, వేల, చెక్కును అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతలను శ్రీ రాఘవేంద్ర హెూటల్ యజమాని రాఘవేందర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి

- యాచారం ఎంపీడీఓకు బీజేపీ నేతల వినతి



ఇబ్రహీంపట్నం, మార్చి 28 ( నగరనిజం ) : వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ అన్నారు. శుక్రవారం యాచారం ఎంపీడీఓ నరేందర్ రెడ్డికి బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...24 గ్రామ పంచాయతీలలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మోటర్లు, బోరు బావులు బాగు చేయించాలన్నారు. గ్రామాల్లో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ మంచినీటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పైప్ లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు బాగు చేయించాలన్నారు. మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని చెప్పారు. మూగజీవుల దాహార్తి కోసం నీటి తొట్లల్లో నీరు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రమేష్, బీరప్ప, కృష్ణ, నరేష్, మల్లేశ్, రాజు, నాగరాజు, తదితరులున్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో రోహన్ కుమార్ ప్రతిభ



ఇబ్రహీంపట్నం, మార్చి 28 ( నగరనిజం ) : ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన తల్లారి రోహన్ కుమార్ అనే విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచి నవోదయలో సీటు సాధించి అందరి మన్ననలు పొందాడు. రోహన్ తల్లిదండ్రులు తల్లారి రవికుమార్ - మమత ఇద్దరూ వ్యవసాయం పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు పడే కష్టాన్ని స్వయంగా చూసిన రోహన్ ఎలాగైనా సరే నవోదయ సీటు సాధించాలనే పట్టుదలతో ఇబ్రహీంపట్నంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ తీసుకొని కృషిచేసి నవోదయ సీటు సాధించాడు. దీంతో తల్లిదండ్రులను, విద్యార్థి రోహన్ ను గ్రామస్థులు, పలువురు అభినందించారు. తమ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ తీసుకొని నవోదయ సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ తెలిపారు. విద్యార్థి రోషన్ భవిష్యత్తులో మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి నవోదయలో సీటు సాధించడంతో రోహన్ కుమార్ కు అభినందనలు వెల్లువెత్తాయి.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 28 ( నగరనిజం ) : పవిత్ర రంజాన్ మాసంలో ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంజాన్ మాస విశిష్టతను కొనియాడుతూ అన్ని మతాలు చెప్పేదే ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో మెలగాలని అన్నారు. ముస్లిం సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్ని మతాల వారికి ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అనంత రెడ్డి, తహశీల్దార్ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూధన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, డైరెక్టర్లు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం